© 2026 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

# RASI PHALALU 2026

★ విషయ సేకరణ సహకారం : పంచాంగరత్న, దైవజ్ఞ భాస్కర **కాశీభొట్ల నాగ వేంకట పార్వతీశ్వర శర్మ** సెల్ : 9000646737

## మేష రాశి

అశ్వని 4 పాదములు ; భరణి 4 పాదములు; కృత్తిక 1వ పాదము

| | | | |
|---|---|---|---|
| ఆదాయం | : 11 | వ్యయం | : 5 |
| రాజపూజ్యం | : 2 | అవమానం | : 4 |

ఈ రాశి వారు సంవత్సర ప్రారంభమందు అధిక శ్రమ, ఓర్పు, నేర్పులతో పనిచేయుదురు. వీరికి శ్రమకు తగిన ఫలితములు లభిస్తాయి. ప్రతీ విషయాన్ని దీర్ఘాలోచనతో మాత్రమే అమలు చేస్తారు. సమాజంలో తమ ఉన్నతి మరియు కుటుంబ అభివృద్ధి కొరకు ఎక్కువ ఖర్చు చేస్తారు. కొన్ని సందర్భాలలో ఋణం చేసి మరీ విలాసముగా ముందుకు వెళతారు. మీ ఎదుగుదలను చూసి బంధువులలో ఈర్ష్య, అసూయలలో నుందురు. ఉద్యోగపరముగా కొంత ప్రతిబంధకములు కల్గిననూ వాటిని ధైర్యంగా అధిగమిస్తారు. జూన్ నెలలో స్థాన చలముతో కూడిన ప్రమోషన్లు సిద్ధిస్తాయి. ఓర్పు, నేర్పు మీకు శ్రీరామరక్ష కాగలదు. కనిష్ఠ సోదరులు అభివృద్ధి చెందుతారు. వారి సహకారం మీకు లభిస్తుంది. పని ఒత్తిడిలో ఉన్నా మీ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి. మీకు ఇష్టమైన వారితో కూడా కొంత ఎడబాటు,వైరం వచ్చే అవకాశాలు ఉన్నాయి.

నూతన వస్త్రములు, ఆభరణములు మరియు విలాసవంతమైన వాహనములు సమకూర్చు కుంటారు. ఆదాయమునకు మించి ఖర్చులు ఉన్నప్పటికీ ధైర్యంగా ముందుకు సాగుతారు. వ్యాపార వర్గాల వారు మొండి ధైర్యం,పట్టుదలతో వ్యాపార విస్తరణ మరియు అధిక పెట్టుబడులు పెట్టవలసి వస్తుంది. సంవత్సర మధ్య కాలం నుంచి కొంత అధికార సహాయం మరియు మార్కెట్ లాభములు మీకు ఉపకరిస్తాయి. విద్యార్థులు దూరదేశాగమనము మరియు ఉన్నత విద్య కొరకు ఎక్కువ ప్రయత్నిస్తారు. జూన్ తర్వాత అనుకూలిస్తాయి. వ్యవసాయ వర్గాల వారికి మొదటి పంటలో దిగుబడులు సామాన్యము. రెండవ పంట పూర్తిగా అనుకూలము. ఉద్యోగ వర్గాల వారికి తరచూ ప్రయాణములు కొంత అసౌకర్యమునకు కల్గించిననూ భవిష్యత్తులో ప్రయోజన కరంగా మారును. ప్లీడర్లకు, లెక్చరర్లకు, కళాకారులకు కొంత అనుకూల సమయము. సాంకేతిక నిపుణులు, వైద్యులకు ప్రభుత్వ గుర్తింపు, ప్రోత్సాహకాలు లభిస్తాయి. సినీ చిత్ర రంగ ప్రముఖులు ఆరంభము కొంత ఒత్తిడితో నుండి పెట్టుబడులతో ఉక్కిరి బిక్కిరి అవుతారు. క్రమేణా సంవత్సరాంతమందు ప్రోత్సాహకర పరిస్థితులు అనుకూల వాతావరణం లభించును. శ్రామిక వర్గాల వారికి మిత్ర బేధం కొంత బాధ కల్గించినను స్వల్పకాలంలో కలహములు సర్దుకొని మరలా మంచి సుహృత్‌భావముతో నుందురు. ఆర్థిక లాభములు కల్గును. ఈ రాశి వారు ఈశ్వరారాధన శనిస్తోత్రముల పారాయణం, తైలాభిషేకము, దక్షిణామూర్తి స్తోత్రములు చదువుట. గురు, శని గ్రహములకు తగు శాంతులు జరుపుకొనిన ఉత్తమము. వీరికి 3,4,9,12,13,18, 21,22,27 తేదీ మంగళ, గురు వారములు యోగదాయకము ఆయా తేదీలలో పై వారములు కలిసి వచ్చిన మరింత శుభప్రదము.

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2026 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

# RASI PHALALU 2026

★ విషయ సేకరణ సహకారం : పంచాంగరత్న, దైవజ్ఞ భాస్కర **కాశీభొట్ల నాగ వేంకట పార్వతీశ్వర శర్మ** సెల్ : 9000646737



## వృషభ రాశి

కృత్తి 2,3,4 పా రోహిణి
4 పాదములు మృగ 1,2 పా

| | | | |
|---|---|---|---|
| ఆదాయం | : 5 | వ్యయం | : 14 |
| రాజపూజ్యం | : 5 | అవమానం | : 4 |

ఈ రాశి వార్కి సంవత్సరాంభము సుఖ సంతోషాదులతో ఉత్సాహంగా ఉంటారు. స్వ శరీర ఆరోగ్యము మెరుగుపడుతుంది. సమాజంలో కీర్తి ప్రతిష్ఠలు పెరుగుతాయి. ఆర్థిక పరిస్థితులు బాగుగా వృద్ధి చెందుతాయి. గత కొంత కాలంగా అనుభవించిన స్తబ్దతను ఛేజించుకొని ధైర్యంగా ముందుకు సాగుతారు. మొదటి మూడు నెలలు స్పష్టమైన ఆధిక్యం కొనసాగుతుంది. ధార్మిక కార్యక్రమముల నిర్వహణకు ఉదారంగా సహకరిస్తారు. భార్యాపుత్రులతో కలిసి ఉల్లాసంగా ప్రయాణములు, యాత్రలు చేస్తారు. మీకు ఇష్టమైన ప్రదేశాలకు  వెళ్లి ఆనందిస్తారు. బంధుమిత్రులు మీకు పూర్తి అండగా ఉంటారు. మీ వెన్నంటి సహకరిస్తారు. అధికార పరమైన విషయాలలో మీకు తోడ్పాటు లభిస్తుంది. శతృవులు మిత్రులుగా మారుట గతంలో మీరు పడిన సంఘర్షణలు తగ్గి ప్రశాంత వాతావరణము ఏర్పడుతుంది. నూతన వస్తు వాహన సౌఖ్యము కలుగుతుంది. కుటుంబములో శుభకార్యములు సిద్ధిస్తాయి. భూగృహాది ప్రయత్నములు సంవత్సర ద్వితీయార్థమున ఫలిస్తాయి.  ఉద్యోగపరమైన పరిశ్రమ ఒత్తిడి ఉన్నప్పటికీ క్రింద పనిచేయువారితో జాగ్రత్తగా వ్యవహరించాలి. వ్యాపార వాణిజ్య వర్గాల వారికి గతంలో పెట్టిన పెట్టుబడులు వాటితో అప్రయత్న లాభములు సంతోషపెట్టును. ధైర్యంగా జీవనము సాగిస్తారు. వ్యవసాయ వర్గాల వార్కి సంవత్స రము యాంత్రిక లాభములు క్రొత్తగా భూమి సాగు పెంచుట మీకు సంతోషము లాభములు కలుగజేస్తాయి. విద్యార్థులు ఆరంభము మంచి ప్రతిభతో ఉత్తమ శ్రేణి ఫలితాలు, కార్యజయము లభిస్తాయి. అక్టోబర్ తర్వాత విదేశీ ప్రయాణములు అనుకూలిస్తాయి. ఉద్యోగ వర్గాల వారికి పై అధికారుల అండదండలు లభిస్తాయి. అనుకూల స్థానములు, ప్రమోషన్లు లభిస్తాయి. డాక్టర్లు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు ఉత్తమ ప్రతిభా పాటవములు కనబరచి సమాజంలో మంచి పేరు సాధిస్తారు. గుర్తింపు లభిస్తుంది. ఉపాధ్యాయులు, న్యాయవాదులు, ప్రొఫెషనల్స్ తమ సమయాన్ని ఎక్కువ సేవాభావంతో వినియోగిస్తారు. ప్రభుత్వ గుర్తింపులు, అవార్డులు సంతోషాన్ని, ప్రోత్సాహకాన్ని కలుగ జేస్తాయి. సినీ చిత్ర పరిశ్రమకు చెందినవారు కళాకారులు, ఫొటోగ్రఫీ వంటి వారికి అవకాశాలు వెల్లువలా వస్తాయి. లాభసాటి ప్రాజెక్టులు మీకు సంతృప్తి నిస్తాయి. రాజకీయ పరమైన గుర్తింపు లభిస్తుంది. పదవులు వలన మీకు మంచి అవకాశాలు కలుగజేస్తాయి. శ్రామిక వర్గాల వారికి వేతన లాభములు ప్రోత్సాహకములు లభిస్తాయి. స్థాన బలం పెరుగుతుంది.ఈ రాశి వారికి అమ్మవార్కి కుంకుమార్చనలు, శ్రీలలితా, లక్ష్మీ చండీ పారాయణములు చేయుట మంచిది. సుబ్రహ్మణ్య ఆరాధనలచే దుష్ట ఫలితములు తొలగి శుభ ఫలితములను పొందుతారు. వీరికి 6,8,15,17,24,26 తేదీలలో శుక్ర, శనివారములు కలిసి వచ్చిన మరింత శుభప్రదము, యోగదాయకము.

venkatramacalendar.com

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2026 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

# RASI PHALALU 2026

★ విషయ సేకరణ సహకారం : పంచాంగరత్న, దైవజ్ఞ భాస్కర **కాశీభొట్ల నాగ వేంకట పార్వతీశ్వర శర్మ** సెల్ : 9000646737

## మిధున రాశి

మృగ 3,4 పా, ఆర్ద్ర 1,2,3,4 పా, పున 1,2,3 పా

ఆదాయం : 8 వ్యయం : 11
రాజపూజ్యం : 1 అవమానం : 7

ఈ రాశి వారికి సంవత్సరము మిశ్రమ ఫలితాలుంటాయి. నిరంతర శ్రమ అలుపెరగని పోరాటాలు మీకు నిత్యకృత్యమగుతాయి. ఆదాయమునకు తగిన ఖర్చులు మీ వెన్నంటి ఉంటాయి. ప్రతి విషయాన్ని మీరు ధైర్యంగా, చాకచక్యంగా పరిష్కరించుకుంటారు. సమయపాలన వలన మీకు ఎంతో విలువ లభిస్తుంది. కుటుంబ సభ్యులతో ఎక్కువ గడపటానికి ప్రయత్నిస్తారు. మీ సంతానము వారి అభివృద్ధి మీకు సంతోషాన్ని కలుగజేస్తాయి. రాజకీయాలలో కింగ్ మేకర్‌గా నుండటానికే ఎక్కువ ఇష్టపడతారు. సోదర సోదరీలతో సుహృత్ వాతావరణముకు ప్రయత్నిస్తారు. వాహనములు మరియు యంత్రములు తరచు ఏదో ఒక సమస్యను కలుగజేస్తాయి. వీటిని పరిష్కరించుకొని ముందుకు సాగుతారు. జూన్ నెల తదుపరి కొంత ఆర్థిక లాభములు ఊరట నిస్తాయి. బంధుమిత్రాదులతో సమానత్వము మరియు వారికి మీరు సహాయకారిగా నుంటారు. భూగృహ ప్రయత్నములు శ్రమచే లభిస్తాయి. పశువుల సంపదను క్రమముగా తగ్గించుకుంటారు. సహోద్యోగులు మరియు మిత్రులతో సమన్వయముగా నుండుట మేలు. స్థిరాస్తులలో మార్పులు జరుగవచ్చును. వ్యాపార, వాణిజ్య వర్గాల వారికి కొంత ప్రోత్సాహకర పరిస్థితులు గతంలో పెట్టిన పెట్టుబడులు వ్యాపారములు కొనసాగిస్తారు. సంవత్సరాంతమున మీకు ఫలితాలను యిస్తాయి. వ్యవసాయదారులు మొదటి పంట లాభిస్తుంది. సాగు ఫలితాలు మీకు సంతోషాన్నిస్తాయి. ఋణ విమోచన కల్గుతుంది. విద్యార్థులు కొంత జ్ఞాపకశక్తిని పెంచుకొని శ్రమించవలసి వస్తుంది. బాగా శ్రమించిన ఉత్తమ ఫలితాలను పొందుతారు. ఉద్యోగవర్గాల వారికి సంఘబలము ఐకమత్యముతో సమస్యలు అధిగమిస్తారు. కనీస గుర్తింపు లభిస్తుంది. సినీ చిత్రరంగం ఫోటోగ్రఫీ రంగములో లాభ నష్టములు హెచ్చు తగ్గులు ఊహించని అనుభవములు ఎదురు అగు సూచనలు కలవు. తగు జాగ్రత్తలు అవసరం. శ్రామిక రంగాల వారికి కొంతమేర ప్రతిఘటనలు ఎదురయినప్పటికీ యాజమాన్య సహాయ సహకారములు లభిస్తాయి. నూతన యంత్ర పరికరముల వలన మీకు సులభముగా నుండును.

ఈ రాశి వారు శ్రీ దత్తాత్రేయ ఆరాధన, దక్షిణామూర్తి స్తోత్రము, శ్రీ మహావిష్ణు స్మరణ, శ్రీ వేంకటేశ్వర వ్రతములు వంటి వాటిని ఆచరించుట వలన దుష్ట ఫలితములు తొలిగి శుభ ఫలితములు పొందుతారు. వీరికి 5,3,12,14,21,23 తేదీ బుధ, గురు వారములు యోగదాయకము. ఆయా తేదీలలో పై వారములు వచ్చిన మరింత శుభప్రదము.

venkatramacalendar.com

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2026 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

# RASI PHALALU 2026

★ విషయ సేకరణ సహకారం : పంచాంగరత్న, దైవజ్ఞ భాస్కర **కాశీభొట్ల నాగ వేంకట పార్వతీశ్వర శర్మ** సెల్ : 9000646737

## కర్కాటక రాశి

పునర్వసు 4వ పా, పుష్యమి 1,2,3,4 పా ఆశ్రేష 4 పాదములు

ఆదాయం :- 2, వ్యయం :- 11,
రాజపూజ్యం :-4 అవమానం:- 7

ఈ రాశి వార్కి ఆరంభము కొంత పరీక్షా కాలము. అనేక ఒడిదుడుకులు సవాళ్లను ఎదుర్కొంటారు. విపరీత ధనవ్యయము మిమ్ములను కలతకు గురిచేయును. ఆదాయ మార్గములు పెంచుకొనుటకు ప్రయత్ని స్తారు. ప్రతీ సందర్భములోను మిమ్ములను ఇతరులు ప్రభావితం చేయుటకు ప్రయత్నిస్తారు. నిద్రలేమి, అలసట, చెడు కలలు మరియు జంతువుల భయము మిమ్ములను ఆందోళనలకు గురిచేస్తుంది. మీరు కష్టించిన ఫలము సకాలములో అందక కొంత సతమతమవుతారు. జూన్ నెల తరువాత కొంత ఉపశమనము లభిస్తుంది. మీ ఓర్పు మీకు శ్రీరామరక్షగా నుండగలదు. ఉద్రేకము మరియు ఆందోళన పరిస్థితులను సైతం మీరు ఎదుర్కొంటారు. మధ్యవర్తిత్వము, జూదము, షేర్ మార్కెట్లు అంతగా కలసిరావు. మీ కృషి మీకు ఫలిస్తుంది. కుటుంబ సభ్యుల సహకారంతో సాంత్వన లభిస్తుంది. రాజకీయములు అంతగా యోగించవు. అధికారులు మరియు మిత్రులతో సంయమనము మీకు మంచిని కలుగజేస్తుంది.

ప్రియమైన వారితో సైతం కొంత విరోధములు వచ్చు అవకాశం కలదు. జాగ్రత్తలు పాటించవలెను. ఉదర సంబంధ ఆరోగ్యము పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. నూతన వాహనము యంత్ర పరికరములు ఇతరుల పేరున బాగుంటాయి. వ్యాపార వాణిజ్య వర్గాల వారికి అధికారుల వలన యిబ్బందులు అధిక పెట్టుబడులు బాధిస్తాయి. సంవత్సర మధ్య కాలంలో కొంత ఊరట లభిస్తుంది. ఆచితూచి వ్యవహరించాలి. ఉద్యోగ వర్గాల వారికి సామాన్యము. దూర ప్రయాణములు మరియు స్థాన చలనములతో సతమతమగుతారు. వ్యవసాయ దారులకు రెండవ పంట లాభదాయకము. విద్యార్థులకు ఆరోగ్య విషయమై జాగ్రత్తలు తీసుకోవాలి కొంత మానసిక శ్రమతో నుంటారు. మధ్యమశ్రేణి ఫలితములు పొందుతారు. బాధ్యతలు కొంత ఇబ్బందికి గురిచేస్తాయి. మీ ప్రయత్నములకు ఆధ్యాత్మిక చింతన తోడై కొంత ప్రశాంతత లభిస్తుంది. ఉపాధ్యాయులు, న్యాయవాదులు సవాళ్ళు, ప్రతిసవాళ్ళుతో ఘర్షణ వాతావరణం కలుగును. మధ్యవర్తుల ద్వారా కొన్ని సమస్యలు పరిష్కార మగుతాయి. సినీ చిత్ర పరిశ్రమ, ఫోటోగ్రఫీ రంగములో స్తబ్ధత సామాన్య పరిస్థితులలో అవకాశము కొరకు ఎదురుచూస్తారు. శ్రామిక వర్గాల వారికి నిరంతరం పని ఒత్తిడితో భయాందోళనలు కలిగిస్తాయి. కనీస సహకారము యాజమాన్య ప్రోత్సాహకములు కొంతమేరకు సంతృప్తినిస్తాయి.

ఈ రాశి వారు గురు, రాహు, కేతు గ్రహ శాంతులు శ్రీ లలితా, దుర్గా, చండీమాత అనుగ్రహము కోసం స్తోత్రములు చదువుట. శ్రీ దత్తాత్రేయ ఆరాధన, నమక పారాయణలచే దుష్ట ఫలితములు తొలగి, శుభ ఫలితములు పొందుతారు. వీరికి 2,6,11,15,20,24 తేదీలు సోమ, శుక్రవారములు యోగదాయకము. ఆయా తేదీలలో పై వారములు కలసి వచ్చిన మరింత శుభప్రదము.

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2026 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

# RASI PHALALU 2026

★ విషయ సేకరణ సహకారం : పంచాంగరత్న, దైవజ్ఞ భాస్కర **కాశీభొట్ల నాగ వేంకట పార్వతీశ్వర శర్మ** సెల్ : 9000646737



## సింహ రాశి

మఘ 1,2,3,4 పా,
పుబ్బ 1,2,3,4 పా ఉత్తర 1వ పా

ఆదాయం :- 5, వ్యయం :- 5,
రాజపూజ్యం :- 7 అవమానం:- 7

ఈ రాశి వారికి ఈ సంవత్సర ప్రారంభము సంతోషకరంగా ఉంటుంది. గత సంవత్సరము కంటే కొంత మెరుగైన పరిస్థితులు ఉంటాయి. సమాజంలో ఉన్నత కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వ్యవహార జయము ప్రయత్న లాభములు కల్గును. స్వశరీర ఆరోగ్యము పట్ల శ్రద్ధ అవసరం. శతృవులు క్రమంగా తగ్గుతారు. ఆధ్యాత్మికంగా మీరు చేసే నామ జపం (మంత్ర) సిద్ధిస్తుంది. ధైర్యాన్ని కలుగజేస్తుంది. మానసిక సంతృప్తినిస్తుంది. చిక్కులు ఉన్నప్పటికీ వాటిని ఎదుర్కొని సాహసోపేతంగా పనిచేస్తారు. ఆర్థిక లాభములు వెను వెంటనే భారీగా పెట్టుబడులు పెట్టవచ్చును. మీ ఆలోచనలు మరియు మీ ప్రవర్తన ఎవరికీ అంతుపట్టని విధంగా ఉంటాయి. స్నేహితులు మీకు దగ్గర అవటానికి ప్రయత్నిస్తారు. ఆత్మనిగ్రహంగా ఉండుట మీకు మేలు కలుగజేస్తుంది. జంతు భయం కుటుంబ సభ్యులతో కొంత కలహము మీకు ఆందోళన కల్గిస్తాయి. మధ్యవర్తిత్వము అంత మంచిది కాదు. శక్తికి మించి సహకారము చేయుట తదుపరి మీరు సమస్యలకు గురియగుట పశ్చాత్తాపము కలుగజేస్తుంది. వాహనములు, యంత్ర పరికరములు ఉన్నవాటినే కొనసాగించుట మంచిది. మీ వ్యాపారములు మరియు ఉద్యోగ విషయములు బహిర్గతము చేయుట మంచిదికాదు. పాప భీతితో పుణ్య కార్యములు ఆచరిస్తారు. వ్యాపార వాణిజ్య వర్గాల వారు మొదటి మూడు నెలలు జూన్ వరకు జోరుగా లాభాల స్వీకరణ వాణిజ్య విస్తరణ జరుగుతుంది. తదుపరి మంద గమనము. అక్టోబర్ నెల తర్వాత కొంత మెరుగుపడుతుంది. వ్యవసాయదారులకు పాడి పంటలు స్వల్పముగా నుండుట భూమి మార్పు చేర్పులు ఉంటాయి. రెండవ పంట ఆశాజనకంగా నుంటుంది. విద్యార్థులు స్వయం నియంత్రణ అవసరం. ఏకాగ్రత పెంచుకోవలసి యుంటుంది. ఉత్తమ శ్రేణి ఫలితములు పొందుతారు. డాక్టర్లు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు తమ పనితీరును వృద్ధి చేసుకుంటారు. చిన్న చిన్న యిబ్బందులు మినహా దుష్టభావములు తక్కువ. స్వయం సమృద్ధి మరియు వ్యక్తిగత ప్రతిభను ప్రదర్శిస్తారు. ఉపాధ్యాయులు, న్యాయ వాదులు, స్వయం వృత్తిరంగ నిపుణులు శ్రమ అధికముగా నున్నప్పటికీ దానిని లెక్కజేయక మీ వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తారు. అవరోధములను అధిగమిస్తారు. కుటుంబములో శ్రమచే శుభకార్యములు నెరవేరతాయి.సినీ చిత్ర పరిశ్రమ వారు, ఫొటోగ్రఫీ వారికి అవకాశాలు అందివచ్చును. ఓర్పుతో మరియు మృదువైన మాట తీరుతో నిలబెట్టుకోవలసివస్తుంది. శ్రామిక వర్గాల వారికి కనీస వేతనములు కొరకు పోరాటములు మరియు వాగ్యుద్ధములు జరుగును. కొంతమేరకు మాత్రమే ఫలిస్తాయి.

ఈ రాశివారు శని,రాహు,కేతు గ్రహ శాంతులు శనేశ్వరునికి తైలాభిషేకము, అమ్మవారికి కుంకుమార్చన, ఈశ్వరారాధన, రుద్రాభిషేకములు జరిపించుటచే దుష్ట ఫలితములు తొలగి శుభఫలములు పొందుతారు. వీరికి 1,9,10,18,19,27 తేదీలు ఆది, మంగళవారములు యోగదాయకము. ఆయా తేదీలలో పై వారములు కలిసి వచ్చిన మరింత శుభప్రదము.


అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2026 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

# RASI PHALALU 2026

★ విషయ సేకరణ సహకారం : పంచాంగరత్న, దైవజ్ఞ భాస్కర **కాశీభొట్ల నాగ వేంకట పార్వతీశ్వర శర్మ** సెల్ : 9000646737



## కన్యారాశి

ఉత్తర 2,3,4 పా, హస్త 1,2,3,4 పా, చిత్త 1,2పా

ఆదాయం :- 8, వ్యయం :- 11, రాజపూజ్యం :-3 అవమానం:- 3.

ఈ రాశి వారికి మిశ్రమ లాభములు కల్గుతాయి. ప్రతీ పనినీ ఒకటికి రెండుసార్లు చేయవలసిరావటం, శ్రమ పడడం మీకు ఇబ్బంది అయిననూ చివరకు సఫలీకృతులవుతారు. పెద్దలు మరియు కుటుంబ సభ్యుల సహాయ సహకారములు మీకు లాభిస్తాయి. ఇతరులతో సంభాషించునప్పుడు దురుసుగా మరియు పరుషముగా మాట్లాడుట అంత మంచిది కాదు. విలాసవంతంగా గడపడానికి ప్రయత్నిస్తారు. నూతన విశేష వస్తు సేకరణ మీకు సంతృప్తి నిస్తుంది. సామర్థ్యమునకు మించి ఎక్కువ కష్టపడతారు. వ్యవహారములు జటిలం కాకుండా పరిష్కరించు కోవడం మేలు. తల్లి తరపున విశేష సహకారము లభిస్తుంది. గృహ ప్రయత్నములు శ్రమచే సిద్ధిస్తాయి. వాహనములు, యంత్ర పరికరములు మీకు అనుకూలిస్తాయి. సంతానము మరియు వారి సంక్షేమము కొరకు కృషి చేస్తారు. శతృ భావనలు ఈర్ష్య, ద్వేషాలు క్రమంగా తొలగుతాయి. కళత్రముతో (భార్య) సమన్వయం అవసరం. పరువు, ప్రతిష్ఠల కోసం ప్రాకులాడుతూ ఎక్కువ సేవా సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొంటారు.

ఉద్యోగులకు దూర ప్రాంతములు బదిలీలు, ప్రయాణములు అధికముగా నుంటాయి. పై అధికారులతో కొంత సమన్వయము అవసరం. రాజకీయ వర్గాల వారికి ప్రత్యక్ష ఎన్నికలలో అవకాశములు వచ్చును. అధిక వ్యయము చేయవలసి వస్తుంది. ఫలితములు అనుకూలిస్తాయి. వ్యాపార, వాణిజ్య వర్గాల వారికి ఎట్టకేలకు గతంలో చేసిన శ్రమకు ఫలితములు లభిస్తాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నములు ఫలిస్తాయి. వాణిజ్యం లాభదాయకముగా నుంటుంది. వ్యవసాయ దారులకు మొదటి పంట లాభదాయకముగా నుంటుంది. ప్రభుత్వ ప్రోత్సాహకములు లభిస్తాయి. విద్యార్థులు బాగుగా రాణిస్తారు. ఉన్నత శ్రేణి ఫలితములు లభిస్తాయి. విదేశీ విద్యా ప్రయత్నాలు మరియు ఉద్యోగ ప్రయత్నాలు జూన్ తర్వాత కలిసి వస్తాయి. డాక్టర్లు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు, సాంకేతిక నైపుణ్యం వృద్ధి చేసుకొంటారు. పదోన్నతి గుర్తింపు లభిస్తుంది. ఉపాధ్యాయులు, న్యాయవాదులు, స్వయం వృత్తిరంగ నిపుణులు నాయకత్వ ధోరణి వాటి వలన మంచి గుర్తింపు లభిస్తుంది. సినీ చిత్ర రంగం ఫొటోగ్రఫీ కళాకారులు సుదూర ప్రాంతాల నుంచి పెట్టుబడుల వలన విజయాలు లభిస్తాయి. శ్రామిక వర్గాలవారికి యాంత్రిక లాభములు, యాజమాన్య సహకారము లభిస్తుంది. పెట్టుబడులు-లాభముల నుంచి కనీస వాటాలు (బోనస్)లు లభిస్తాయి. కుటుంబపరమైన సౌఖ్యంతో ఆనందంగా ఉంటారు.

ఈ రాశివారు శివ, ఆంజనేయస్తోత్రములు, హనుమాన్ చాలీసా, సుందరకాండ పారాయణలు చేయుటచే దుష్ట ఫలితములు తొలగి శుభ ఫలితములు పొందుతారు. వీరికి 5,3,14,12,23,21 తేదీలు బుధ,గురు వారములు యోగదాయకము. ఆయా తేదీలలో పై వారములు కలసి వచ్చిన మరింత శుభప్రదము.

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2026 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

PUBLISHERS VRECo VENKATRAMA & CO ELURU

# RASI PHALALU 2026

★ విషయ సేకరణ సహకారం : పంచాంగరత్న, దైవజ్ఞ భాస్కర **కాశీభొట్ల నాగ వేంకట పార్వతీశ్వర శర్మ**, సెల్ : 9000646737

## తులా రాశి

చిత్త 3,4పా, స్వాతి 1,2,3,4 పా
విశాఖ 1,2,3 పా

ఆదాయం :- 5, వ్యయం :- 14,
రాజపూజ్యం :- 6 అవమానం:- 3

ఈ రాశి వార్కి ఈ సంవత్సరం చాలా విశేషముగా యోగిస్తుంది. బృహస్పతి భాగ్య,రాజ్య,లాభ స్థాన సంచారము చాలా విశేషము. పాపగ్రహము మరియు శని షష్టమ స్థానము కూడా లాభదాయకము. ఆత్మస్థైర్యము పట్టుదలతో వృత్తి, ఉద్యోగాదులలో రాణిస్తారు. మీరు అభివృద్ధి చెందుతూ ఇతరులకు మార్గ నిర్దేశకులుగా నుంటారు. అందరిలో మీరు ఆకర్షణీయంగా ఉంటారు. కుటుంబ సుఖసంతోషాదులు ఆర్థికపరమైన లాభములు ఆనందమును కలిగించును. ప్రయాణములు కలసివస్తాయి. కుటుంబములో శుభకార్యములు నిర్వర్తిస్తారు. సోదర సోదరీమణులతో నామ మాత్రపు సంభాషణలు నడుచును. ఎంతటి కష్టమైన కార్యమునైననూ సాధించాలనే పట్టుదల మిమ్ములను ఉన్నతస్థితికి చేర్చును. కొంతకాలము ఉద్యోగపరంగా పెద్దవాళ్లకు దూరంగా ఉండవలసి వస్తుంది. అధికారుల మన్ననలు మీకు కలిసి వస్తాయి. సంతానముతో కొంత విరోధము బాధించును. సకాలము లో భోజనము చేయకపోవుట కొంత ఆరోగ్య సమస్యలకు మూలం అవుతుంది, నిర్లక్ష్యం చేయకండి. కుటుంబంలో భార్య (భర్త) సహకారం లభిస్తుంది. పదోన్నతులు లభిస్తాయి. భూగృహాది ప్రయత్నములు లాభిస్తాయి. స్తంభించిన కార్యములు వెనువెంటనే ఫలితములకు వస్తాయి. ఆధ్యాత్మిక చింతన, దైవభక్తి, సత్కార్యములకు వితరణ మీకు సంతృప్తిని ఇస్తుంది. పేరు ప్రఖ్యాతులను ఇస్తుంది. వాహనములు యంత్ర పరికరములు బాగుగా యోగిస్తాయి. క్రొత్తవి సమకూర్చుకోవచ్చు. వ్యాపార వాణిజ్య వర్గాల వారికి ప్రోత్సాహకములు పెరిగి వ్యాపారము బాగుగా సాగును. మంచి లాభములు స్వీకరిస్తారు. వ్యవసాయ దారులకు రెండు పంటల యందు బాగుగా ఫలిస్తాయి. దిగుబడులు ఆశాజనకము. విద్యార్థులు ఊహించిని ప్రతిభ మరియు కృషితో ఉన్నత శ్రేణి ఫలితాలను సాధిస్తారు. రాజకీయు లకు ఈ సంవత్సరం బాగుగా కలిసి వస్తుంది. డాక్టర్లకు, ఇంజనీర్లకు, సాంకేతిక నిపుణులకు ప్రతి సంవత్సరం కంటే ఈ సంవత్సరం బాగా కలిసి వస్తుంది. వృత్తిపరమైన అభివృద్ధి, ప్రోత్సాహం, గుర్తింపు లభిస్తాయి. ఉపాధ్యాయులు మరియు న్యాయవాదులు వృత్తిరంగ నిపుణులు తమ వాక్చాతుర్యంతో అందరినీ మంత్రముగ్ధులను చేస్తారు. నాయకత్వ లక్షణాలతో పై చేయి సాధిస్తారు. సినీ చిత్ర రంగ పరిశ్రమ ఫోటోగ్రఫీ రంగముల వారు అవకాశములు వెల్లువలా వస్తాయి. వాటిని త్వరిత గతిన అమలు చేయుదురు. ఆర్థిక లాభములతో గతంలో చేసిన ఋణములను తీర్చి నిల్వ సాధించుదురు. శ్రామిక వర్గాల వారికి ఎంతటి పనినైననూ సునాయసంగా చేయుట యాంత్రిక లాభములు కలిసి వస్తాయి. యాజమాన్యము మీకు సహకరిస్తుంది.

ఈ రాశి వారు అమ్మవారికి కుంకుమార్చన, శ్రీలక్ష్మీ లలితా, దుర్గా దేవీ స్తోత్రములు చదువుట, సుబ్రహ్మణ్య పూజలు చేయుటచే దుష్ట ఫలితములు తొలగి శుభ ఫలితములు పొందుతారు. వీరికి 6,2,15,11,24,20 తేదీలు శుక్ర, సోమ వారములు మంచివి. ఆయా తేదీలలో పై వారములు కలిసి వచ్చిన మరింత శుభప్రదము.

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2026 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

# RASI PHALALU 2026

★ విషయ సేకరణ సహకారం : పంచాంగరత్న, దైవజ్ఞ భాస్కర **కాశీభొట్ల నాగ వేంకట పార్వతీశ్వర శర్మ** సెల్ : 9000646737



## వృశ్చికరాశి

విశా 4వ పా, అనూరాధ 1,2,3,4పా జ్యేష్ఠ 1,2,3,4 పా

ఆదాయం :- 11, వ్యయం :- 5, రాజపూజ్యం :-2 అవమానం:-6.

ఈ రాశి వార్కి ఆరంభము కొంత పరీక్షాకాలముగా నుండి జూన్ నెల నుండి గ్రహ బలము అనుకూలించి కొంత సౌఖ్యమును కలుగజేయును. ఆర్థికపరమైన స్తంభన ఆలోచనలకు గురి చేయును. ఎంత దృఢముగా నున్నప్పటికీ ఏదో ఒక విషయముపై కొంత చాంచల్యము, దుర్బలత్వము కల్గును. మీ పని తీరులో ఇతరుల జోక్యము అధికమగును. జ్ఞాతి వైరము అన్నదమ్ములు మరియు కుటుంబ సభ్యులతో నిరంతరము వాగ్యుద్ధము కొంత బాధించును. భూగృహాది ప్రయత్నములు చాలా ఆలస్యముగా నత్తనడకగా సాగును. తల్లిదండ్రులతో కొంత మనస్పర్థలు, ఆందోళనలకు గురి జేయును. స్త్రీల పట్ల బహుజాగ్రత్తగా నుండవలెను. దూర ప్రాంతములలో పనిచేయ వలసి వచ్చును. వృత్తి,ఉద్యోగాదులలో ఎక్కువ నిజాయితీగా పనిచేయుటకు ఇష్టపడతారు. కానీ పనితీరు అందరికీ నచ్చకపోవచ్చు. సంవత్సర మధ్యకాలములో గతంలో పెట్టిన పెట్టుబడులు ఫలితములు లాభదాయకముగా వచ్చును. మొండి బకాయిలు వసూలు అయి కొంత మనఃశాంతిని కలుగజేయును. సంతానము యొక్క అభివృద్ధి వారి ఎదుగుదల మీకు సంతోషము నిస్తుంది. పరువు ప్రతిష్ఠల కోసం ఎక్కువగా శ్రమిస్తారు. మీ ఎదుగుదల ఇతరులకు ఈర్ష్య పెంచిననూ మీ ఉదారస్వభావం మరియు చాకచక్యము మీకు సహకరించును. ప్రతీ సందర్భంలో ఎంతటి చిన్న పనినైననూ ఆలస్యమైననూ పట్టుదల, కృషితో సాధించడానికి కృషి చేస్తారు. వ్యాపార, వాణిజ్య వర్గాల వారు మొదట అధిక శ్రమతో మార్కెట్‌లో నిలబడటానికి ప్రయత్నిస్తారు. తదుపరి క్రమేణా విస్తరించి వ్యాపారము అభివృద్ధి యగును. వ్యవసాయ వర్గాల వారికి రెండవ పంట బాగుగా ఫలిస్తుంది. పెట్టుబడులు, ఋణ విముక్తి మీకు సంతృప్తి నిస్తుంది. విద్యార్థులు క్రమమైన అభివృద్ధి సాధిస్తారు. క్రీడల్లో బాగా రాణిస్తారు. ప్రత్యేక శ్రద్ధ కొన్ని అంశాలపై అవసరం. డాక్టర్లు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు నిలకడయైన వృత్తి సేవా కార్యక్ర మాలు చేయుట. సామాజిక బాధ్యతగా నుంటారు. అధికారులు మరియు సన్నిహితుల మన్ననలు పొందుతారు. ఉపాధ్యాయులు, న్యాయవాదులు, స్వయం ఉపాధిరంగం వారు సమస్యలు ఉన్నా వాటిని సంయమనంగా, సమర్థవంతంగా త్రిప్పికొడతారు. గోప్యత అవసరం. సినీ చిత్ర రంగం, ఫొటోగ్రఫీ రంగాల వారు సాంకేతికతను పెంచుకొనుటకు ఎక్కువ ఖర్చు పెడతారు. దీర్ఘకాల పెట్టుబడులు పెట్టవలసి వస్తుంది. సాధారణ లాభములు కల్గును. శ్రామిక వర్గాల వారికి నూతన అవకాశాలు లభించును. ఉపాధి కొరకు దూర ప్రాంతములకు వెళ్ల వలసి వస్తుంది, క్రమేణా స్థిరపడుతారు.

ఈ రాశి వార్కి దత్తాత్రేయ ఆరాధన, గురుచరిత్ర, దక్షిణామూర్తి స్తోత్రము, రుద్రాభిషేకములు జరిపించుట, దేవీస్తోత్ర పారాయణ, రాహు కేతువుల స్తోత్రములు చదువుటచే దుష్ట ఫలితములు తొలగి శుభ ఫలితములు పొందుతారు. వీరికి 9,18,27 తేదీలు మంగళవారములు యోగదాయకము ఆయా తేదీలలో పై వారములు కలసి వచ్చిన మరింత శుభప్రదము.

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2026 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

# RASI PHALALU 2026

★ విషయ సేకరణ సహకారం : పంచాంగరత్న, దైవజ్ఞ భాస్కర **కాశీభొట్ల నాగ వేంకట పార్వతీశ్వర శర్మ,** సెల్ : 9000646737

## ధనస్సు రాశి

మూల 1,2,3,4 పా, పూర్వాషాఢ 1,2,3,4 పా ఉత్తరాషాఢ 1వ పా

ఆదాయం :- 14, వ్యయం :- 11, రాజపూజ్యం :- 1 అవమానం:- 2.

ఈ రాశి వార్కి సంవత్సర ప్రారంభం కొంత మెరుగైన పరిస్థితులుంటాయి. కుటుంబ పరిస్థితులు సంక్షేమము కొరకు కృషి చేస్తారు. మీ మాట, ఆలోచనలను మిగిలిన కుటుంబ సభ్యులు అందరూ సమర్ధిస్తారు. ఆరోగ్యం కుదుట పడుతుంది. ఏ సమస్యనైనా గంభీరంగా పరిష్కరించుకుంటారు. మీకు కావలసిన మరియు స్తంభించిన పనులను పట్టుదలతో, శ్రమతో సాధిస్తారు. ఆర్ధికముగా కొంతమేరకు లాభపడతారు. అధికారులు మరియు ప్రభుత్వ నేతలతో నేరుగా సంప్రదింపులు జరుపుతారు. రాజకీయాల పట్ల ఆసక్తితో తరచుగా సభలు, సమావేశాలలో పాల్గొంటారు. మీ శ్రేయస్సు కోసం వారు కూడా ఆలోచిస్తారు. జూన్ నెల తదుపరి సాహస కృత్యములు మొండి చొరవ తగ్గించి సాధారణ వ్యవహారములు మాత్రమే కల్పించుకుంటారు. కొంత ద్రవ్య నష్టము, చోరభయము పీడించును. కొంత సమయము స్తబ్ధుగా నుండుట మేలు. ఆకస్మిక ధనవ్యయము, చర,స్థిరాస్తుల కొనుగోలుకు ప్రయత్నించిననూ తీవ్ర ఆలస్యముగా నడచును. బంధుమిత్రాదులు వెన్నంటి మీకు తెలియకుండా వ్యతిరేకముగా పనిచేయును. దైవబలము ఆధ్యాత్మిక చింతనతో వ్యవహరించిన మీకు నవంబర్ నెల నుంచి కొంత ఊపిరి సలుపునూ, ధైర్యముగా, చొరవగా చేసిన పనులు కలిసి వస్తాయి. వృత్తి ఉద్యోగాదులలో ఘర్షణ వైఖరి మీకు అసహనానికి గురి చేయును. భూగృహాది ప్రయత్నము శ్రమచే నెరవేరును. వ్యాపార, వాణిజ్య వర్గాల వారికి మిశ్రమ ఫలితాలు, వాణిజ్యం కొరకు ఎగుమతులు దూర ప్రాంత గమనము, అలసటకు గురిచేయును. మీ సలహా మీ క్రింది వారికి అమూల్యంగా పనిచేస్తుంది. సంవత్సరాంత మందు కొంత స్వల్పంగా లాభాల స్వీకరణతో ఊపిరి పీల్చుకుంటారు. వ్యవసాయ వర్గాల వారికి ఆధునిక యంత్ర సామాగ్రిని సమకూర్చుకొనుటకు ఎక్కువగా మక్కువ చూపుట వాటికి అధిక వ్యయం కల్గును. వీటి వినియోగం మీకు లాభములు చేకూర్చును. రెండవ పంట బాగుగా ఫలిస్తుంది. విద్యార్థులు ఎక్కువ శ్రమించవలసి ఉంటుంది. డాక్టర్లు, ఇంజనీర్లు మరియు సాంకేతిక నిపుణులకు స్థానచలనము తప్పనిసరి కావచ్చును. మీ ఎదుగుదల చూసి ఓర్వలేక మీకు కొంతమంది వ్యతిరేక ప్రచారములు చేయుదురు. క్రమేణా మీ పద్ధతి మరియు మనసు నెరింగి వెనక్కు తగ్గును. ఉపాధ్యాయులు, న్యాయవాదులు, వృత్తిరంగ ప్రముఖులు ఉదారంగా ఇతరులకు సహాయ సహకారములు చేస్తారు. తీర్థయాత్రా సందర్శన చేస్తారు. సినీ చిత్రరంగము వారు, పత్రిక, ఫొటోగ్రఫీల వారు నూతన ప్రాజెక్టుల కొరకు వీటిని అమలు పరచుటకు ఎంతటి ఖర్చుయైననూ వెనుకాడక ధైర్యంగా కొనసాగిస్తారు. శ్రామిక వర్గాల వార్కి కోరిన కోర్కెలు తీర్చుకొనుచూ యాజమాన్యముతో నమ్రతగా నుంటారు. దూర ప్రాంతాలలో శిక్షణ పొందుట మీకు లాభదాయకముగా ఉంటుంది. కుటుంబ పోషణ వారి సంక్షేమములో మీది ప్రధాన భూమికగా ఉండును.

ఈ రాశి వారు ఈశ్వరారాధన, శ్రీ దత్తాత్రేయస్వామి స్తోత్రపారాయణ గురు,శని గ్రహములకు తగు శాంతులు జరుపుకొనుటచే దుష్టఫలితములు తొలగి శుభ ఫలితము పొందుతారు. వీరికి 3,12,21 తేదీలు గురువారము యోగదాయకము. ఆయా తేదీలు, వారములు కలిసి వచ్చిన మరింత శుభప్రదము.

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2026 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

# RASI PHALALU 2026

★ విషయ సేకరణ సహకారం : పంచాంగరత్న, దైవజ్ఞ భాస్కర **కాశీభొట్ల నాగ వేంకట పార్వతీశ్వర శర్మ** సెల్ : 9000646737



## మకర రాశి

ఉత్తరాషాఢ 2,3,4 పా శ్రవణం 1,2,3,4పా ధనిష్ఠ 1,2 పా

ఆదాయం :- 2, వ్యయం :- 8, రాజపూజ్యం :- 1 అవమానం:- 2

ఈ రాశి వార్కి సంవత్సర ఆరంభము మిశ్రమంగా ఉంటుంది. మీ ఆలోచన మనస్థైర్యం మీకు అండగా నుంటుంది. మీ మనసుకు తోచినది మీరు అమలు పరిచిన మీకు కలసి వస్తుంది. ఆరంభము కొంత ఆర్థిక లోటు ఆరోగ్యపరమైన చిక్కులు ఉన్నప్పటికీ సోదర సహకారము లభించును. స్త్రీ సహకారము సాంగత్యము మీకు సౌఖ్యాన్నిస్తాయి. అందరితో కలివిడిగా నుంటారు. జూన్ నెల నుండి క్రమముగా అధికారులతో మిత్రత్వము వారి సహకారము మీకు అండగా నిలుచును. రాజకీయ కార్యక్రమములలో చురుకుగా పాల్గొంటారు. స్వంత పనులు పెద్దల అండదండలతో సాధిస్తారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కొంత దీర్ఘకాల ప్రయోజనము కొరకు పెట్టుబడులు పెట్టవచ్చును. ఎప్పుడూ మీకు ధనము నిల్వ ఉంచుట కష్టతరమగును. కుటుంబ స్త్రీ చేతిలో నుంచిన వృద్ధి చెందును. వృత్తి ఉద్యోగాదులలో మీరు కోరిన స్థానములకు మార్పులు వచ్చును. మీ చురుకైన వాక్ చాతుర్యముతో ఇతరులను మీకు అనుకూలముగా మార్చుకుంటారు. సంతానము వృద్ధి చెందును. వారి సంతోషము మీకు ఆనందము కలుగజేయును. బంధుమిత్రుల ఆతిథ్యం తప్పనిసరి యగును. సంవత్సరాంతమున ఋణ విమోచనలు కల్గును. వస్తు వాహనములు, యంత్ర పరికరములు మీకు ఉపయోగపడతాయి. శతృవులకు సైతం సహకారం చేయు మీ స్వభావముతో అందరితో "అజాతశత్రువు" గా కీర్తింపబడతారు. వ్యాపార వాణిజ్య వర్గాల వారికి గతము కంటే కొంత మంచి మార్పులు స్పష్టంగా కనిపించును. భాగస్వాములు కొంత దూరమైనప్పటికీ ఒంటరిగా ధైర్యంగా వాణిజ్యం చేయును, విస్తరిస్తారు. సంవత్సర మధ్య కాలము నుండి లాభపడుదురు. మీ సుఖ సంతోషాదులు స్నేహితులతో పంచుకొనుదురు. మీ కంటే చిన్నవారు, కనిష్ఠులైన సోదర సోదరీమణులతో మిత ముగా నుండిన మేలు. వ్యవసాయదారులకు మొదటి పంటలో లాభములు కల్గును. రెండవ పంట కాలమున ప్రకృతి కొంత బాధించును. విద్యార్థులు బద్ధకము కార్యాలస్యమును విడచి పెద్దల మాటను పెన్నిధిగా భావించిన మీకు ఉన్నతవిద్య మరియు స్థిరమైన వృత్తి లభించును. డాక్టర్లకు, ఇంజనీర్లకు, సాంకేతిక నిపుణులకు మానసిక ఆందోళన, వృత్తిరీత్యా కొంత అసౌకర్యమునకు గురిజేయును. సాధారణ జీవనశైలి మీకు సంతృప్తి నిచ్చును.

ఉపాధ్యాయులు, న్యాయవాదులు, వృత్తిరంగ నిపుణులు మాటను అదుపులో నుంచుకొనవలెను. సమన్వయము సానుకూల వాతావరణము మీకు మేలు చేస్తుంది. సినీ చిత్రరంగం, ఫోటోగ్రఫీ మీడియా రంగముల వారికి స్వేచ్ఛ లభించును. మీకు సుదూర అవకాశములు అలవోకగా వచ్చి వాటిని అమలు చేయుటకు తీవ్రంగా శ్రమిస్తారు. సంవత్సరాంతమున కొంత సానుకూలపడతాయి. శ్రామిక వర్గాల వార్కి ఎటు మాట్లాడినా అడకత్తెరలో పోక చక్కలా మీరు పరీక్షా కాలము, స్థిరమైన వైఖరి మీకు ఉపశమనాన్ని మరియు లాభాన్ని కలుగజేస్తుంది. ఈ రాశి వార్కి రాహు, కేతు గ్రహ శాంతులు, రుద్రాభిషేకములు శ్రీ దుర్గా, చండీ మాత అనుగ్రహమునకు చేయు పూజలు,హోమములు చేయుట ద్వారా దుష్ట ఫలితములు తొలగి శుభఫలితములు పొందగలరు. వీరికి 8,6,17,15,26,24 తేదీ శని, శుక్రవారములు యోగదాయ కములు. ఆయా తేదీలు వారములు కలసి వచ్చిన మరింత శుభప్రదము.

venkatramacalendar.com

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2026 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

# RASI PHALALU 2026

★ విషయ సేకరణ సహకారం : పంచాంగరత్న, దైవజ్ఞ భాస్కర **కాశీభొట్ల నాగ వేంకట పార్వతీశ్వర శర్మ** సెల్ : 9000646737



## కుంభరాశి

ధనిష్ఠ 3,4పా శతభిషం 1,2,3,4 పా
పూర్వాభాద్ర 1,2,3 పా

ఆదాయం :- 2, వ్యయం :- 8,
రాజపూజ్యం :- 4 అవమానం:-2

ఈ రాశి వార్కి ఈ సంవత్సరము బహు ఓర్పుతో ఉండవలసిన సమయము. ప్రతీ విషయము పరీక్షలా తోచును. సంవత్సర ఆరంభమున కొంత సంతోషకరమైన సంఘటనలు జరుగును. మీ స్వంత పనులు సకాలములో చేసుకొనుట గతంలో ఎంత ప్రయత్నించిననూ కుదరని వ్యవహారములు క్షణములో జరుగుట ఆనందదాయకము గా నుండును. నిరంతరము ఇంటి క్షేమము కుటుంబము కొరకు శ్రమించెదరు. ఆర్థికపరమైన లావాదేవీలు మీకు అనుకూలంగా జరుగును. బంధుమిత్రుల వలన వారి సహకారముతో కార్యజయము కల్గును. లగ్న రాహువు వలన కొన్ని సందర్భాలలో ఉద్రేక పూరిత సంఘటనలు కల్గిననూ స్వయం నియంత్రణ ఆధ్యాత్మిక చింతనతో శాంతించును. మీ స్వకీయ ఆరోగ్యము పట్ల ఎల్లప్పుడూ శ్రద్ధ వహించాలి. సకాలములో ఆహారము స్వీకరించక ఇబ్బందులు కొని తెచ్చుకుంటారు. తరచూ ప్రయాణములు చేయవలసి యుండుట, కుటుంబములో కలహములు, భార్యాభర్తల మధ్య ఆధిపత్య యుద్ధములు కొంత ఆందోళన కల్గించును. అక్టోబర్ నెలాఖరు నుంచి గురు సంచారము అనుకూలముగా నుండుటచే కొంత దుష్ట ఫలితములు తగ్గును. మానసిక ప్రశాంతత, ఆరోగ్యాభివృద్ధి లభించును. సంతానము యొక్క ఉన్నతి మీకు సంతోషము కల్గించును. వ్యాపార వాణిజ్య వర్గాల వారికి ఒత్తిడి మార్కెట్ హెచ్చు తగ్గులతో కొంత సతమతమగుదురు. నూతన వ్యాపారములు కొంత వేచి చూసే ధోరణి మేలు కల్గించును. సంవత్సరాంతమున వ్యవహార జయము, ఆర్థిక లాభములు కల్గును. వ్యవసాయదారులకు ప్రతీ సందర్భము తాడు పాముగా కన్పించినట్లు భయాందోళనలు కల్గును. మొండి చొరవగా పనిచేసిననూ నష్టములు ఎదురుకావచ్చును. రెండవ పంట లాభదాయకము. వస్తు వాహనములు మీ పేరున సాధారణముగా పనికి వచ్చును. భూగృహాది ప్రయత్నములు, శుభకార్యములు సంవత్సరాంతమున మాత్రమే నెరవేరును. విద్యార్థులు, స్నేహితుల దుష్టభావముల నుంచి బయటపడవలెను. ఏకాగ్రత తక్కువ. సాధారణ ఉత్తీర్ణత లభించును. డాక్టర్లు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు సంయమనముతో వ్యవహరించాలి. ఉపాధ్యాయులు, న్యాయవాదులు మరియు స్వయం వృత్తి రంగము వారు అధికమైన ఉత్సాహముతో ముందుకు వెళ్ళిన సమస్యలు కొని తెచ్చుకుంటారు. సినీ, చిత్ర పరిశ్రమల వారు ఫొటోగ్రఫీ, మీడియా వారు కొద్దిమేరకు కృతకృత్యులగుతారు. రాజకీయ వాతావరణము అనుక్షణము ఊసరవెల్లి రంగుల వలె మార్చుట చూసి మీకు క్రమమైన దూరమును పాటించుదురు. శ్రామిక వర్గాల వారికి స్వల్ప ప్రోత్సాహకాలు, యాజమాన్యంతో అనుక్షణం వాగ్వాదములు నడచును.

ఈ రాశి వారికి శని, రాహు, కేతువులకు తగు శాంతులు. శనివార వ్రతం, వేంకటేశ్వర వ్రతాలు మరియు సుందరకాండ పారాయణాలు జరిపించుటచే కొంత ఉపశమనము లభించును. వీరికి 8,4,13,16,22,26 తేదీలు శనివారము, శుక్రవారములు యోగదాయకము. ఆయా తేదీలలో పై వారములు కలసి వచ్చిన మరింత శుభ ప్రదము.

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2026 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

# RASI PHALALU 2026

★ విషయ సేకరణ సహకారం : పంచాంగరత్న, దైవజ్ఞ భాస్కర **కాశీభొట్ల నాగ వేంకట పార్వతీశ్వర శర్మ** సెల్ : 9000646737

## మీనరాశి

పూర్వాభాద్ర 4వ పా,ఉత్తరాభాద్ర 1,2,3,4 పా, రేవతి 1,2,3,4 పా

ఆదాయం :- 14 , వ్యయం :-11, రాజపూజ్యం :- 7 అవమానం:-2

ఈ రాశివారికి శనిపీడ అధికముగా నున్నప్పటికీ గురు సంచారము అనుకూలముగా నుండుటచే కొంత ఉపశమనము లభించును. ప్రతీ విషయంలోను నిక్కచ్చి, నిజాయితీగా ఉండాలని మీ అభిప్రాయము ఇతరులకు నచ్చకపోవచ్చు. ఇతరులతో చరచూ బేధాభిప్రాయములు, బంధు వైరములు బాధించును.

నిత్యం మానసిక ఆందోళనలు ఆరోగ్య భంగములచే సతమతమగుదురు. కొన్ని సందర్భములలో హుందా తనము తగ్గి వ్యవహరించెదరు. వృధా ప్రయాణములు చేయుట ఇతరులకు సహాయం కోసం వెళ్ళి మీరు కష్టము లను కొని తెచ్చుకొనుట జరుగును. క్రింది స్థాయి ఉద్యోగులతో సహవాసము కూడా ఇబ్బందులకు గురిజేయును. జూన్ మాసము నుండి దైవబలముచే కొంత ఉపశమనము లభించును. పెద్దలు లేక సమీప బంధువుల ప్రోత్సాహకములచే ఋణ విమోచనములు వ్యవహార పరిష్కారములు జరుగును. వృత్తి ఉద్యోగములలో కొంత స్థిరమైన ఏర్పాట్లు కలిగి పదోన్నతి వేతన వృద్ధి కల్గును. కుటుంబములో శుభకార్యములు నెరవేర్చుటకు ప్రయత్నాలు చేయుదురు. భూగృహాది శుభకార్యములు శ్రమచే నెరవేరును. డిసెంబర్ నెల నుంచి అనుకోని సహకారములు లభించును. ఆర్థిక లాభములు కల్గును. శతృజయము మరియు కార్యజయముతో సంతోషముగా నుందురు.

వ్యాపార వాణిజ్య వర్గాల వార్కి అధికార భయము, పన్నులు మరియు నియమ నిబంధనలతో మందకొడిగా వ్యాపారములు సాగును. సంవత్సర మధ్య కాలము నుండీ వ్యాపారము వృద్ధి కల్గి లాభములు చేకూరును. వ్యవసాయదారులకు మొదటి పంట లాభదాయకము. యాంత్రిక లాభములు వాహనములు సమకూర్చుకొనుట జరుగును. విద్యార్థులు చురుకుగా వ్యవహరిస్తారు. దూర ప్రాంతములో విద్యనభ్యసించుటకు ప్రయత్నాలు చేస్తారు. డాక్టర్లకు, ఇంజనీర్లకు, సాంకేతిక నిపుణులకు స్థానచలనముతో కూడిన పదోన్నతి లభించును. ఉపాధ్యాయులు, న్యాయ వాదులు మరియు స్వయం ఉపాధి పొందేవారు క్రొద్దిపాటి జాగ్రత్తలు మరియు పొదుపైన చర్యలు తీసుకొన్నచో మంచి అభివృద్ధి స్నేహిత లాభములు కల్గును. రాజకీయ రంగములో వారు కార్యకర్తలను పోషించుట నాయకులతో వ్యవహారములకు నిరంతరము ధనవ్యయము చేయుదురు. పదవీ ఏర్పాట్లకు మీ సహకారం కీలకంగా ఉండును. సినీ, చిత్ర రంగ నిపుణులు ఫొటోగ్రఫీ మీడియా రంగముల వార్కి నూతన సాంకేతికతను సమకూర్చుకుంటారు. ప్రయాణములు అనుకూలిస్తాయి. శ్రామిక వర్గాల వార్కి కొంత ధైర్యము మరియు వేతనములు పెరుగుట, యాజ మాన్య సహకారము లభించును.

ఈ రాశివారు ఈశ్వరారాధన, రుద్రాభిషేకములు శనేశ్వరునికి తైలాభిషేకము జరిపించుట శ్రీ వేంకటేశ్వర, ఆంజనేయ స్వామి పూజలు లేక స్తోత్రములు చదువుట, దత్తాత్రేయ ఆరాధనలచే దుష్టఫలితములు తొలగి శుభ ఫలితములు పొందుతారు. వీరికి 3,12,21 తేదీలు గురువారములు యోగదాయకము ఆయా తేదీలు వారములు కలసి వచ్చిన మరింత శుభప్రదము.

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును